# విటమిన్ "డి" ఎంతో అవసరం

– శ్రీ సాయి మల్టీ స్పెషాలిటీ క్లినిక్ మేనేజింగ్ డైరెక్టర్ నాగుల రాజ్ కుమార్

– పతంజలి యోగ గురువు రామచంద్రయ్య ఆధ్వర్యంలో డి విటమిన్ టాబ్లెట్ ల పంపిణీ



**షాద్ నగర్, అక్టోబర్ 05 ((నీలగిరి ఎక్స్ ప్రెస్):** నేటి కాలంలో విటమిన్ డి స్థాయి సాధారణం కంటే తక్కువగా 90 శాతానికి పైగా ప్రజల్లో ఉంటుందని, సూర్యరశ్మికి తగినంతగా బహిర్గతం కానప్పుడు, ప్రత్యేకించి తగినంత అతినీలలోహిత కిరణాలతో సూర్యరశ్మిని కలిగి ఉన్న వ్యక్తులలో ఇది సాధారణంగా సంభవిస్తుందనీ షాద్ నగర్ శ్రీ సాయి మల్టీ స్పెషాలిటీ క్లినిక్ మేనేజింగ్ డైరెక్టర్ వైద్యులు నాగుల రాజ్ కుమార్ తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మార్నింగ్ వాక్, యోగ అభ్యాసకులు పలువురికి డి విటమిన్ టాబ్లెట్లను వైద్యులు రాజ్ కుమార్ ఉచితంగా అందజేశారు. పతంజలి యోగ గురువు రామచంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్ మాట్లాడుతూ.. విటమిన్ డి లోపం వల్ల అనేక లాభాలు ఉన్నాయని తెలిపారు. డి విటమిన్ లోపం వల్ల రోగనిరోధక శక్తి తగ్గుతుందని, వైరల్ ఫీవర్ లు, క్యాన్సర్ లాంటివి దరి చేరవని ఈ సందర్భంగా సూచించారు. కాలేయం, మూత్రపిండాలు, మరియు వంశపారంపర్య రుగ్మతలతో సహా విటమిన్ డిని క్రియాశీల జీవక్రియలుగా మార్చడాన్ని బలహీన పరిచే రుగ్మతలుగా పేర్కొన్నారు. డీ లోపం ఎముక ఖనిజీకరణను బలహీనపరుస్తుందన్నారు. ఇది పిల్లలలో రికెట్స్ వంటి ఎముకలను మృదువుగా చేసే వ్యాధులకు దారితీస్తుందనీ ఇది పెద్దవారిలో ఆస్టియోమలాసియా, ఎముకల వ్యాధిని మరింత తీవ్రతరం చేస్తుందనీ, ఎముక పగుళ్ల ప్రమాదాన్ని పెంచుతుందనీ కండరాల బలహీనత కూడా విటమిన్ డి లోపం ద్వారా సంభవిస్తుందని ఆయన పలు కీలక విషయాలు సూచించారు. ఈ కార్యక్రమంలో యోగ గురువు రామచంద్రయ్య, బుచ్చిబాబు, పలబట్ల శివకుమార్, ప్రవీణ్, మల్లేష్ గౌడ్, జర్నలిస్టులు మశ్చేందర్ గౌడ్, ఆంజనేయులుగౌడ్, శ్రీనివాస్, అడ్వకేట్ గంధం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మర్రి నిరంజన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఆదిభట్ల మున్సిపల్ నిధుల నుండి 28 లక్షలతో వాటర్ పైప్ లైన్,సిసి రోడ్డు పనులు ప్రారంభించిన చైర్మన్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని బొంగులూర్ & కొంగరకలాన్ లో 11వ వార్డు బొంగులూరులో 10 లక్షల రూపాయల సీసీ రోడ్డు, 3 లక్షలతో వాటర్ పైప్ లైన్, కొంగరకలాన్ 8వ వార్డు లొ 15 లక్షల రూపాయల సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కామాండ్ల యాదగిరి, కౌన్సిలర్లు మర్రి అర్చన రామ్ రెడ్డి, గోపగల్ల మహేందర్, స్థానిక నాయకులు పైళ్ల శ్రీనివాసరెడ్డి, కృష్ణ, లింగారెడ్డి, రవీందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, రమేష్ గౌడ్ మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సేవా వారధి ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**షాద్ నగర్, అక్టోబర్ 05 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** సరైన సమయానికి నిరుపేదలకు ఆకలికి అన్నం అందించడం సేవకు పరమార్ధమని, ఉపాధ్యాయ సేవా వారధి సంస్థ ఆధ్వర్యంలో 10 రూపాయలకే గత రెండు సంవత్సరాలుగా భోజనాన్ని అందజేయడం అద్వితీయమని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు. షాద్ నగర్ పట్టణంలోని ఉపాధ్యాయ సేవా వారధి ఆధ్వర్యంలో రూ.10 లకే భోజన కార్యక్రమ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమములో ప్రతినెల రూ.10 ల భోజన కార్యక్రమానికి విరాళాలు అందచేస్తున్న వారికి, నిర్వాహకులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల ఆకలిని తీర్చేందుకు ఉపాధ్యాయ సేవా వారధి సంస్థ వారు గత రెండు సంవత్సరాలుగా ఎంతో కృషి చేస్తున్నారని వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. వివిధ పనుల కోసం నియోజకవర్గ కేంద్రం షాద్ నగర్ కు వస్తున్న పేద, మధ్య తరగతి ప్రజలు ఆకలితో అలమటించకుండా కేవలం రూ.10 లతో ఎంతో నాణ్యమైన భోజనాన్ని అందిస్తుండడం శుభ సూచకమని అన్నారు. ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు బుచ్చయ్య, ఆశంబాబు, క్రాంతికుమార్, బద్య, తిరుపతయ్య, రమేష్, వెంకటయ్య, పాతూరి బ్రహ్మయ్య, నందిగామ సురేష్ కుమార్, మామిడి శ్యాం సుందర్ రెడ్డి, అగ్గనూర్ విశ్వం, కొంకళ్ల చెన్నయ్య, చెంది తిరుపతి రెడ్డి, వెంకట్రాంరెడ్డి, విజయకుమార్ రెడ్డి, సర్వర్ పాషా, అందె మోహన్, పులిమామిడి రాజేష్,దంగు శ్రీను,పూజారి మల్లేష్, దండు శరత్ బాబు, మల్లేష్, దత్తత్రేయ, శివశంకర్ గౌడ్, సుమంత్, హనుమంత చారి, నరేందర్, రాఘవేందర్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి సేవలో శ్రీరాములు అందెల

–హిందూ దైవ కార్యాలలో ప్రతి ఒక్కరం పాల్గొని ఐక్యం కావాలి బి శ్రీరాములు అందెల



**కందుకూర్ అక్టోబర్ 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం తిమ్మాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని మన ధర్మాన్ని ఎప్పటికప్పుడు కాపాడుకుంటూ ఉండాలని అన్నారు, గ్రామంలో నూతన దేవాలయం నిర్మించుకోవడం సంతోషకర విషయమని అన్నారు, అదేవిధంగా పెద్దమ్మ తల్లి ఆశీస్సులు తిమ్మాపూర్ గ్రామ ప్రజలందరిపై ఉండాలని అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ ముదిరాజ్ సంఘం సభ్యులందరూ కలిసి శ్రీరాములు ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండలం మాజీ ఎంపీపీ మంద జ్యోతి పాండు , అసెంబ్లీ కన్వీనర్, దేవేందర్ రెడ్డి , అమరేందర్ రెడ్డి, బిక్షపతి, రాజేందర్ రెడ్డి, తారే మల్లేష్ యాదవ్, ఢిల్లీ వెంకటేష్ ముదిరాజ్, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పల్లెర్లలో నేరాలపైన అవగాహన కలిపించీన ఎస్సై ఎస్ కృష్ణయ్య




**(నీలగిరి ఎక్స్ ప్రెస్): ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో గ్రామ సెంటర్ వద్ద ఎస్సై ఎస్ కృష్ణయ్య ప్రజలతో మాట్లాడుతూ డ్రగ్స్ , చైన్ స్నాచింగ్ , సైబర్ క్రైమ్ పైన అవగాహన కల్పించారు . దాతల సహకారంతో గల్లీ గల్లీకి సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కోరారు . అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీస్ సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు . అత్యవసర సమయంలో 100 కి కాల్ చేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు , గ్రామ యువకులు , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో సామూహిక కుంకుమార్చన



**యాచారం అక్టోబర్ 5 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** యాచారం మండలం నందివనపర్తి లో దేవి శరన్నవరాత్రు సందర్భంగా మూడోవ రోజు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణలో జ్ఞన సరస్వతి మాత దర్శనం ఈసందర్భంగా దేవాలయం పౌండర్ సదా వెంకట్ మాట్లాడుతూ..మన ధర్మాన్ని రక్షించే బాధ్యత మనదే అని వీర శివాజీ లాంటి యోధులు ఎక్కడో ఉండరని మాతృశక్తి తలచుకుంటే వారి పిల్లలను యోధులు తయారు చేయాలన్నారు. ఆలయ ఫౌండర్ సదా వెంకట్ ఆలయ మాతృమండలి సభ్యులు సునీత రామ్మోహన్ ని మరియు ప్రఫుల్ల అకాడమీ వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాతృమండలి సభ్యులు, శరన్నవరాత్రి ఉత్సవ మండలి సభ్యులు మరియు చుట్టుపక్కన ప్రాంతాల నుండి సుమారు 300 మంది మాతృమూర్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో గడ్డంవెంకటస్వామి జయంతి వేడుకలు






**ఆసిఫాబాద్, అక్టోబర్ 05 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** గడ్డం వెంకటస్వామి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి డివి శ్రీనివాసరావు అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా జిల్లా ఎస్పి డివి శ్రీనివాసరావు గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. కాకా అనే పేరుతో గడ్డం వెంకటస్వామి అందరికీ సుపరిచితుడని అన్నారు. వెంకటస్వామి ఏడుసార్లు ఎంపీగా గెలిచారని తెలిపారు. నాలుగు సార్లు పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి, మూడుసార్లు సిద్దిపేట పార్లమెంట్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించడం జరిగిందని తెలిపారు. వెంకట స్వామి తెలంగాణ రాష్ట్ర తొలి, మలి ఉద్యమాలలో కీలక పాత్ర పోషించారని అన్నారు. హైదరాబాద్లోని పేదలకు ఇంటి స్థలాల కోసం పోరాటం చేసి, గుడిసెల వెంకట స్వామిగా ప్రసిద్ధి చెందారని అన్నారు. కాక గారు అనేక కీలక మంత్రి పదవులు చేపట్టినప్పటికీ, ఎప్పుడు ప్రజల వెన్నంటే ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూవాటి పరిష్కారానికి ప్రయత్నిస్తూ, ప్రజలతో మమేకమై ఉండేవారని అన్నారు. వెంకటస్వామి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని తెలిపారు. అదేవిధంగా మనం ఎంత పెద్ద హెూదాలో ఉన్న మనం చేసే మంచి పనుల ద్వారానే సమాజంలో మనకు గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ స్పెక్టర్లు రాణాప్రతాప్, పెద్దయ్య, అంజన్న, మార్కండేయ, హరినాథ్, కేశవులు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.